ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్ వస్తే కరెంటుకు కష్టాలే

చెన్నూర్ టౌన్, నవంబర్ 27 : మా ఊరిలో పది ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న. మూడు గంటల కరెంటుతో ఎకరం పొలం కూడా తడ్వదు. ఎవునం చేసేటోళ్లకయితే ఎంతసేపు కరెంటుందాలో తెలువద. ఇప్పుడు 24 గంటల కరెంటుతో ఇబ్బందిలేకుండా ఉన్నది. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటుకు అరిగోస పడ్డం. ఎప్పుడుంటదో, ఎప్పుడుపోతదో తెల్వక మస్తు తిప్పలుపడ్డం. రాత్రిపూట కరెంటు పెట్టేందుకు పోయి పాములు, తేళ్లు, విషపు కీటకాలు కుట్టి ఎంతోమంది రైతులు చనిపోయిండ్రు. కాంగ్రెస్ పాలన వస్తే మళ్లీ కరెంటు కష్టాలే వస్తయి. ఇప్పుడు కేసీఆర్ సర్కారులో రందిలేదు. రాత్రిపూట పొలంకాడికి పోనవరంలేకుండా పగటిపూటే పొలం పనులు చేసుకుంటున్నం. రైతుల కష్టం తెలిసిన కేసీఆరే మళ్లీ అధికారంలోకి రావాలె. బీఆర్ఎస్ సర్కారైతే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నది. **- సాయిని రాజేశ్, రైతు, చెన్నూర్**

కౌలురైతు కాలమ్‌తో అసలు రైతుకు ఎసరు

దండేపల్లి, నవంబర్ 27 : కౌలురైతు కాలమ్‌తో అసలు రైతుకు ఎసరు వచ్చి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కౌలుదారు రైతుల పేర్లు నమోదు చేయడంతో అసలు భూమి యజమాను లకు భవిష్యత్తులో ఇబ్బందులు ఏర్పడుతాయి. ధరణిలోని ఎవరి భూమి.. వారికి ఉండడం వల్ల ఎలాంటి సమస్యలుండట్లేదు. ధరణి మారిన్పి పల్లెల్లో భూ సమస్యలు గతంలో ఎక్కడ పట్టిందో అక్కడనే గొడవలు జరుగుతాయి. గతంలో ఒకరి భూములు మరొకరికి మారుస్తూ వాటిని మా పేర్లపై తిరిగినా ఎవ్వరు పట్టించుకోలేదు. రైతుల భూములు అధికారుల చుట్టూ తిరిగినా ఎవ్వరు పట్టించుకోలేదు. ధరణి పోర్టల్ తారుమారు కాకుండా తిరుగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ఇబ్బంది లేకుండా తీసుకోవడం వల్ల రైతాంగం ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. మళ్లీ పాత రికార్డులు తింటే బాగా ఇబ్బందులు ఎదురవుతాయి. ధరణి రద్దు చేయడం వల్ల రైతాంగ ఎన్నో ఇబ్బందులకు అవకతవకలకు పాల్పడే అవకాశం ఉన్నది. తెలంగాణ రైతులు ప్రస్తుతం ఎంతో సంతోషంగుగా ఉన్నారు. **-నోళ్ల లక్ష్మయ్య, తాళ్లపేట**

మళ్లీ కాంగ్రెస్ సర్కారు రోజులు రావద్దు..

తాండూర్, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి వాళ్లకు ఓట్లేస్తే మళ్లీ పాత రోజులొస్తయి. అలాంటి పరిస్థితి రావొద్దన్నదే మా అభిప్రాయం. మూడు గంటల కరెంటు సరిపోక గతంలో రాత్రిళ్లు బావుల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి. కాంగ్రెస్ వాళ్ల మాటలు నింటే మళ్లా చీకట్లో నిద్ర పోకుండా కరెంటు కోసం ఎదురు చూసే పరిస్థితి ఏర్పడుతది. పగటి క్షేత్రం ఆ పార్టీ ప్రభుత్వంలో రైతులు రాత్రిపూట బావుల వద్దకు కాడికి పోయి ఎంతో మందికి దెబ్బలు తగిలినయ్. చీకట్లో బావుల వద్దకు 24 గంటల కరెంటు కోసం బావుల తెలియకుండా. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంటు కోసం బావుల ఇప్పుడిప్పుడే మంచిగా ఉంటున్నరు. రాత్రిపూట కరెంటు పెట్టుకోవడం మాకో పని. ఇరవై కూడా పెరుగతది. కరంట్ కాడికి భయంతో పోయే బాధలు తప్పినయ్. మళ్లీ రాత్రి పూట కరెంటు కోసం జాగారం చేసే రోజులు మాకొద్దు. 24 గంటల కరెంటు ఇచ్చే ప్రభుత్వానికే మా మద్దతు. **-దోలి హన్మంత్, రైతు, అచ్చలాపూర్, తాండూర్**

ధరణి తీసేస్తే దళారీలు వస్తారు

దండేపల్లి, నవంబర్ 27 : ధరణి తీసేస్తే మళ్లీ దళారీ వ్యవస్థ ప్రారంభమై తుంది. దీంతో చాలా మంది తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రైతులు ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నారు. అందుకే మాయమాటలతో మళ్లీ మోసం చేయడానికి కొందరు వస్తున్నారు. కరెంటుపై ఎవ్వరి మాటలను నమ్మం. మళ్లీ పాత రోజులు వస్తయ్. రైతులను ఇబ్బంది పెట్టే వారిని ప్రజలు విశ్వసించవద్దు. తెలంగాణ రాకముందు ఉన్న కరెంటుతో మేము చాలా ఇబ్బంది పడ్డాం. మాటిమాటికీ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. తెలంగాణ సర్కారు వచ్చినంక కేసీఆర్ సార్ నాణ్యమైన కరెంటు ఇస్తున్నడు. **- కట్ల మల్లేశ్, చింతపెల్లి**

కాంగ్రెస్ మాట వింటే కరెంటుకు కటకటే...

తాండూర్, నవంబర్ 27 : పొరపాటున కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కోసం రేయింబవళ్లు ఎదురుచూడవల్సిందే. గతంలో వారి పాలనలో రైతులు అరిగోస పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు సరిపడా కరెంటు ఉంది. సీఎం కేసీఆర్ సార్ దూరదృష్టితో కరెంటు కష్టాలు పూర్తిగా తొలిగిపోయాయి. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతులు చల్లగా బతుకుతున్నరు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వచ్చి అది చేస్తాం, ఇది చేస్తామంటూ మాయ మాటలు చెబుతున్రు. వాటిని నమ్మితే మళ్లీ మోసపోతాం. 3 గంటల కరెంటు ఇస్తే ఏ మూలన నీళ్లు పారుతాయి. 10 హెచ్‌పీ మోటర్‌ను పెట్టుకునే స్తోమత రైతులకు ఉండదు. రైతు రాజ్యం కోసం మళ్లీ కేసీఆరే సీఎం కావాలి. **-దోలి హన్మంత్, రైతు, అచ్చలాపూర్, తాండూర్**

భూముల జోలికి వస్తే ఊరుకోం..

దండేపల్లి, నవంబర్27: భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు. ఇష్టం వచ్చినట్లు చేయాలని కాంగ్రేసోల్లు చూస్తున్నరు. కేసీఆర్ వచ్చినంక ఎక్కడ భూముల పంచాయతీ లేదు. ప్రైవేటీకరాలు అవసరం లేదు. భూముల లొల్లులతో కుటుంబాలు విడిపోవడవం లేదు. ఇవన్నీ సరిదిద్దడానికి సీఎం సారు ధరణి తీసుకువచ్చిండు. కాంగ్రెస్ నాయకులు రాగానే ధరణి తీసేస్తాం అంటున్నారు. ప్రశాంతంగా ఉన్న రైతుల కుటుంబాల్లో మళ్లీ గొడవలు కావాలని చూస్తారా.. కాంగ్రెస్ వస్తే మళ్లీ పైరవీకారులు పుట్టుకొచ్చి రైతుల రక్తం తాగుతరు. మళ్లా కేసీఆర్ రావాలే. ఇప్పుడున్న రైతుల పథకాలు అన్ని ఉండాలే. రైతులందరూ సీఎం సారుకు అండగా ఉండాలే. **-మన్నే రాజబింగు, రైతు, నంబాల**

భూముల భద్రతకే 'ధరణి'

రైతుల భూములు భద్రంగా ఉండాలని కేసీఆర్ సర్కారు ధరణి తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి తీసేసి పాత పద్ధతిని కొనసాగిస్తదట. ఇది దుర్మార్గపు చర్య. రైతుల భూములకు తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పూర్తి భద్రత కల్పిస్తే, వాటిని రద్దు చేస్తే మళ్లీ అరిగోస తప్పదు. ధరణి రద్దు చేస్తే దరిద్రం చుట్టుకున్నట్టే. ధరణి రాకముందు ఎన్నో ఇబ్బందులు పడ్డం. అవన్నీ ఇప్పటికీ మర్చిపోతలేం. పట్వారీ, వీఆర్వోలు ఒకరి భూమి ఒకరి పేర రాసి కోట్లు గడించింర్రు. ఎకరం భూమి పట్టా కావాలంటే ఏళ్లు పట్టేది. భూములు గొడవలు ప్రతి గ్రామంలో ఎన్నో జరిగేవి. రైతుల బాధలు చూసిన కేసీఆర్ ధరణి తెచ్చిండు. ఇప్పుడు ఏ రందీ లేదు. రిజిస్ట్రేషన్ చేయాలంటే క్షణాల్లో పని అయిపోతుంది. నిమిషాల్లో పట్టామారి, వెంటనే హక్కు పత్రం ఇస్తున్నారు. ఎవ్వరినీ ప్రాధేయ పడకుండా తహసీల్ కార్యాలయంలోనే తమ పనులన్నీ అయిపోతున్నయ్. గంటలో ఇంటికి వెళ్లిపోవచ్చు. అప్పుడయితే ఏండ్లు పట్టేది. ధరణి పెట్టిన బీఆర్ఎస్‌కే మా మద్దతు. ధరణి రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్తాం. **- నంబిపేట ఇస్తాలి, బోయపల్లి**

కాంగ్రెసోళ్ల ముచ్చటే వద్దు

కాసిపేట, నవంబర్ 27 : తెలంగాణలో ధరణితో భూ సమస్యలు చాలా వరకు పరిష్కారమయ్యాయి. గతంలో సరైన భూముల వివరాలు సక్రమంగా లేక అనేక ఇబ్బందులు పడ్డం. ఇప్పుడు ఎలాంటి దళారీ వ్యవస్థ లేదు. ధరణి రద్దు చేసి పాత రెవెన్యూ వ్యవస్థ తీసుకొస్తరట. అంతకంటే దరిద్రం ఏముంటుంది ఇగ. మళ్లా లంచాలు ఇచ్చుకుంట. మళ్లా ఆఫీసుల చుట్టూ తిరుగాలా? కాంగ్రెసోళ్ల ముచ్చట ఎత్తుడే వద్దు. **- కడాలి తిరుపతి, కాసిపేట**

మూడు గంటల కరెంటుతో మూలకూడా తడవదు

దండేపల్లి, నవంబర్ 27 : ఎన్నికల ముందు 3 గంటల కరెంటు అంటూ మోసం చేయడానికి వస్తున్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నరు. మూడు గంటల కరెంట్ అంటే రైతులు ఆగం కావడం ఖాయం. మూడు గంటల కరెంటుతో ఒక్క మూల కూడా తడువదు. గతంలో వచ్చీరాని కరెంటుతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం.10 హెచ్‌పీ మోటర్లు అంటున్నరు. దాని ఖర్చు ఎవ్వరూ భరించాలే. 10 హెచ్‌పీ మోటర్లు బిగిస్తే బోర్లలో ఊట తగ్గతది. మోటర్లు మోతాదుల పోస్తేనే వచ్చే ఊటను చాలా సమయం వరకు నీరు వచ్చి పాలం పారుతది. కూరగాయల పంట సాగు చేస్తుంటాం. 5 హెచ్‌పీ మోటర్ సరిపోతుంది. **-ఉప్పులపాటి కిషోర్, తానిమడుగు.**

మూడు గంటలతో పంటలెలా?

10 హెచ్‌పీ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవా?

● కాంగ్రెస్‌పై రైతుల మండిపాటు ● ఆ పార్టీని నమ్మి కష్టాలు కొనితెచ్చుకోలేమని స్పష్టం ● సీఎం కేసీఆర్ వెంటే నడుస్తామని అభిప్రాయం

కాంగ్రెస్ పార్టీ ఇస్తామంటున్న మూడు గంటల కరెంటుతో పంటలెలా పండుతయని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటుకోసం ముప్పుతిప్పలు పడ్డామని, ఆహార్నిశలు కష్టపడి సాగు చేసిన పంటలు చేతికివచ్చే దశలో కరెంటు లేక ఎండిపోయేవని గుర్తు చేసుకొని బాధపడుతున్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటలు కరెంటు సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెప్పడం రైతులను మోసం చేయడమేనని మండిపడుతున్నారు. 10 హెచ్‌పీ మోటార్ల వల్ల ఓవర్‌లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడమే కాకుండా భూగర్భజలాలు అడుగంటిపోతాయని, పంటలకు నీరు అందించలేని దుస్థితి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటును అందిస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చారని కొనియాడుతున్నారు. కాంగ్రెస్‌ను నమ్మి తిరిగి కరెంటు కష్టాలను కొని తెచ్చుకునే పరిస్థితుల్లో లేమని, రైతుబిడ్డ కేసీఆర్ వెంటే నడుస్తామని స్పష్టం చేస్తున్నారు. **- మంచిర్యాల, నవంబర్ 27(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

కాంగ్రెస్‌కు కరెంటు ఇచ్చే సత్తా లేదు..

దండేపల్లి, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకులకు కరెంటు ఇచ్చే సత్తా లేదు. రైతులపై వారికి నిజంగా ప్రేమ ఉంటే వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇయ్యలే. తెలంగాణ వస్తే చీకట్లైతది అని అప్పట్లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి చెప్పాడు. కనీసం రైతుల ఇబ్బందులను చూసి కరెంటు ఇచ్చే ప్రయత్నం కూడా చేయలేదు వాళ్లు. కేసీఆర్ సారు ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్నడు. ఇప్పుడైతే రైతులకు కరెంటు సమస్య లేదు. మూడు గంటల కరెంటు అని ముందుకు వస్తున్న వాళ్లను మనం నమ్మవద్దు. మంచి పాలన చేస్తున్న కేసీఆర్‌ను చూసి వాళ్లు ఓర్వడం లేదు. ఇయ్యడం చేతకాదు వాళ్లకు ఇచ్చే వాళ్లను ఇయ్యనియ్యరు. రైతులు ఆలోచించి ఓటు వెయ్యాలే. మంచి చేసినోన్ని మరిచిపోవద్దు. **-మెండే మల్లేశ్, రైతు, నంబాల, దండేపల్లి**

10 హెచ్‌పీ మోటార్లు కాలుతాయ్..

దండేపల్లి, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకులు 10హెచ్‌పీ మోటార్లతో 3 గంటల కరెంటు చాలు అంటున్నారు. 10 హెచ్‌పీ మోటార్లను బోర్లను బావిలో దించితే నీళ్లను ఒక్కసారిగా గుంజాత యి. ఆ తర్వాత మోటార్ పంపులో నీళ్లు అందక మోటర్లు కాలుతయ్. ఎవునం తెలియని నాయ కులు మోసం చేసే మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రేసోళ్ల మాటలకు రైతులు అందోళన చెందుతున్నరు. 3 గంటల కరెంటుతో 10హెచ్‌పీ మోటార్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఆగుతయా..? కాంగ్రేసోళ్లకు ఎవునం గురించి ఏమైనా తెలు సా..? వీళ్లు మాట్లాడుతున్న మాటలకు వాళ్లకు ఓటు ఎవరూ వేయరు. ఎవుసాన్ని పండుగ చేసిన సీఎం సారును మేం మరువం. మళ్లా గెలిపిస్తాం. **-ముచ్చర్ల పోచయ్య, రైతు, నంబాల**

24 గంటల కరంట్‌తో రంది లేకుండా

తాండూర్, నవంబర్ 27 : వ్యవసాయానికి సీఎం కేసీఆర్ 24 గంటల కరంట్ ఇస్తుండడంతో రంది లేకుంట ఎవునం చేసుకుంటున్నం. కాంగ్రెస్ నేతలు మాత్రం మూడు గంటల కరంట్ చాలని చెబుతున్నరు. గట్లయితే ఎవునం ఎట్లా సాగుతది. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు 24 గంటల కరంట్ ఇస్తున్నడు. ఎలాంటి రంది లేకుండా పంటలు పండించుకుంటున్నం. ఎప్పుడంటే అప్పుడు నీళ్లు పెట్టుకొని పొలాలు పారిచ్చుకుంటున్నం. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవడం మాతో కాని పని. ఇరవై కూడా పెరుగతది. కరంట్ సమస్య కూడా వస్తది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. అందుకే వాళ్లను అధికారంలోకి తెచ్చే ప్రసక్తే లేదు. సీఎం కేసీఆర్‌కే మా ఓటు. **- కోయ దుర్గయ్య, కత్తెర**

3 గంటలతో మూల కూడా పారదు

తాండూర్, నవంబర్ 27 : మూడు గంటల కరెంట్‌తో ఎకరం పొలంలో ఒక్క మూల కూడా పారదు. మూడు గంటల కరెంట్‌తో ఎన్ని ఎకరాలు పారిస్తరో.. ఎన్ని పుట్టు పండిస్తరో.. రేవంత్‌రెడ్డి చెప్పాలి. అసలు తెలివి ఉండి మాట్లాడుతున్నడా? అసలు వ్యవసాయం మీద అవగాహన ఉన్నదా. ? 10 హెచ్‌పీ మోటర్లతో గంటలో బావిలో నీళ్లు అయిపోయి మోటర్లు కాలిపోతే, పంటలు ఎండిపోతే ఈ కాంగ్రెసోళ్లు బాధ్యత వహిస్తరా? గాళ్ల పాలనలో పంటలు పండించలేక ఊరు ఇడిసిపెట్టి పోయినోళ్లున్నరు. గదే తెలంగాణ వచ్చి కేసీఆర్ సీఎం అయినంక తిరిగి వచ్చి మంచిగ ఎవునం చేసుకుంటున్నరు. **- ఓరగంటి శివయ్య, ద్వారకాపూర్**

ధరణి రద్దు పేరిట బెదిరింపులా?

- ఓటుతో తగిన గుణపాఠం చెబుతాం
- కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో వేస్తాం
- హస్తం తీరుపై అన్నదాతల ఆగ్రహం

అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు

ఉమ్మడి రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేసిందని, జీఓఎస్‌తోనే రైతులకు అన్ని విధాలా మేలు జరుగుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పాలనలో భూములు ఎవరి పేరిట మారుతున్నాయో కూడా తెలియని పరిస్థితి ఉండేదని, తమకు తెలియకుండానే భూముల అమ్మకాలు, కొనుగోళ్లు జరిగేవని మండేపడుతున్నారు. పట్వారీ వ్యవస్థను తిరిగి అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని హస్తం పార్టీ నాయకులు తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఓటుతో తగిన గుణపాఠం చెబుతామంటున్నారు. కాంగ్రెస్ నాయకుల మాటల నమ్మే పరిస్థితి లేదని, వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. అదే సీఎం కేసీఆర్ భూముల వివరాలను సులిచేసి ధరణిపోర్టల్‌లో పకడ్బందీగా పొందుపర్చారని, రైతులు తమ భూ రికార్డులను సెల్‌ఫోన్ సాయంతో అరచేతిలో చూసుకునే అవకాశం కలిగేందంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలతో పదేళ్లుగా సంతోషంగా ఉన్నామని, ధరణిపోర్టల్‌ను రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతామని వారంతా స్పష్టం చేస్తున్నారు.

- మంచిర్యాల, నవంబర్ 27(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

ధరణితోనే రైతులకు ధైర్యం..

తాండూర్, నవంబర్ 27 : ధరణి తెచ్చిన తర్వాత రైతులకు మరింత ధైర్యం లభించింది. అన్నింటికీ పరిష్కారం దొరికింది. భూములకు భద్రత ఉన్నది. గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే ఆసిఫాబాద్, మంచిర్యాలకు పోయేటోళ్లం. పొద్దున పోతే వచ్చే వరకు రాత్రి అయ్యేది. ఇప్పుడు మండలాఫీసులోనే రిజిస్ట్రేషన్ అయిపోతున్నది. వెంటనే పట్టా బుక్కు చేతికి ఇస్తున్నరు. ధరణిని తీసేస్తే మళ్లీ దోపిడీకి గురవుతాం. పటేల్, పట్వారీ వ్యవస్థ మళ్లీ రాజ్యమేలుతున్నది. ఒకరి పేరు మీద ఉన్న భూమి ఇంకొకరి పేరు మీదకి సులువుగా మారి పోతుంది. రైతులను ముప్పు తిప్పలు పెడుతరు. భూ సమస్యలపై అధికారులను కలిస్తే వేలకు వేలు ముడుపులు తీసుకునేటోళ్లు. పనిమాత్రం నెలల తరబడి తిరిగిన చెయ్యకపోయేరు. సీఎం కేసీఆర్ సార్ రైతుల కోసం ధరణి పోర్టల్ తెచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే మళ్లీ ఎన్నుకుందాం. **-అన్నమనేని సుధాకర్‌రావు, రైతు, తాండూర్**

గోసపడ్డది చాలు

నెన్నెల, నవంబర్ 27 : ధరణితోనే రైతులకు న్యాయం జరుగుతుంది. ఏదో మా భూమి.. మీ భూమి అంటూ చెప్పే వారిని నమ్మేటట్టు లేదు. మోసం చేసేవారు ఏదో చెప్పి కాలం వెళ్లదీస్తరు తప్పా రైతుల గోసే పట్టించుకోరు. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను అసలే నమ్మే పరిస్థితి లేదు. రైతులు పడుతున్న తిప్పలు వాళ్లకేం తెలుసు. కాంగ్రెస్ కాలంలో ఎంత గోసపడ్డమో గా నాయకులకు తెల్వదా. ధరణి తీసివేస్తే రైతులు బతుకులు ఆగమవుతయి.. గాళ్ల మాటలు ఎవరూ నమ్మరు. గా ప్రభుత్వం ఉన్నప్పుడు గట్లనే పట్వారీలతో నానా గోసే పడ్డం. భూమి పట్టా చేసుకోవాలన్నా.. మహాణీలో పేరు మారాలన్న పైసలిస్తేనే పనయ్యేది. ఇప్పుడు మళ్లీ గట్లనే చేయాలని కుట్ర చేస్తున్నరు. ధరణిలాంటి పోర్టల్ పెట్టి మంచి చేసినోడు ఎక్కడున్నడో కాంగ్రెసోళ్లు చూపెట్టాలి. **- మాసపెల్లి మధుసయ్య, రైతు, ఖిల్లీ**